క్లుప్తంగా

రైతులకు అందుబాటులో యూరియా



చింతకాని సొసైటీలో నిల్వ ఉన్న యూరియా బస్తాలు

సాక్షి ఎఫెక్ట్..

చింతకాని: మండలంలో ఉన్నటువంటి చింతకాని, నాగులవంచ సొసైటీల్లో మండల వ్యవసాయాధికారులు, సొసైటీ సిబ్బంది రైతులకు యూరియాను అందుబాటులో ఉంచారు. యూరియా కొరతతో రైతులు పడుతున్న ఇబ్బందులపై 'యూరియా వర్రీ'అను శీర్షికతో 'సాక్షి'దినపత్రికలో శుక్రవారం ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చింతకాని సొసైటీలో 101.25 మెట్రిక్ టన్నులు, నాగులవంచ సొసైటీలో 42 మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులో ఉంచారు. రైతులందరికీ సకాలంలో ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటామని ఏఓ మానస తెలిపారు.

ఎన్నికల్లో సత్తా చాటాలి



మాట్లాడుతున్న లింగాల కమల్‌రాజ్

బోనకల్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని పార్టీ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ లింగాల కమల్‌రాజ్ అన్నారు. శనివారం మండలంలోని రావినూతల గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారెంటీల అమలుకై ఉద్యమించాలన్నారు. అదే విధంగా రావినూతల గ్రామానికి చెందిన నాగేంద్రబాబు మరణించడంతో.. అతనికి పార్టీ సభ్యత్వం ఉండడంతో ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన రూ.2 లక్షల చెక్కును అతని సతీమణి పావనికి అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోటేశ్వరరావు, శ్రీను, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాలి

బోనకల్: కేజీబీవీ, సమగ్ర శిక్షా ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. శనివారం కేజీబీవీ ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హెల్త్‌కార్డులు జారీ చేయాలని, మరణించిన ఉద్యోగుల స్థానంలో కారుణ్య నియామకాలకు అవకాశాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సక్కుబాయి. రాణి, లావణ్య, మరియమ్మ, చంద్రకళ, మేరీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



అమర్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు

కారేపల్లి: ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు అన్నారు. శనివారం కారేపల్లిలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బానోత్ సంతోష్ తండ్రి అమర్‌సింగ్ దశదిన కార్యక్రమానికి హాజరై.. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, నాయకులు మంజుల, సొసైటీ చైర్మన్ శ్రీనివాసరావు, తిరుపతిరావు, రామ్మూర్తి, ఉమాశంకర్, టోనీవీరప్రతాప్, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కాటమయ్య కిట్లు పంపిణీ

చింతకాని: మండలంలోని చింతకాని, రేపల్లెవాడ, లచ్చగూడెం గ్రామాల్లోని గౌడ కులస్తులకు కాటమయ్య కిట్లను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మడుపల్లి భాస్కర్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై సాయిబాబు, కాటమయ్య కిట్ల స్టేట్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ మేనేజింగ్ డైరెక్టర్ నర్సింహారావు, కాంగ్రెస్ పార్టీ చింతకాని గ్రామశాఖ అధ్యక్షుడు అబ్దుల్ మజీద్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

చింతకాని: మండలంలోని గాంధీనగర్‌కాలనీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సీసీ రోడ్డుకు శనివారం శంకుస్థాపన చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంజూరు చేసిన రూ.14లక్షల నిధులతో సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్, నాగార్జున్, నాగసూరారెడ్డి, రమేష్, వీరభద్రం, జీపీ కార్యదర్శి రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సందడి షురూ..

పదపదవే.. గాలిపటమా..



సత్తుపల్లిలో పతంగుల దుకాణాల వద్ద సందడి..

సండే స్పెషల్

- వాడవాడలా పతంగుల సందడి..
- జాగ్రత్తలు పాటిస్తేనే ఆనందం

సత్తుపల్లిటౌన్: సంక్రాంతి పండుగ వచ్చిందంటే పిల్లల ఆనందానికి హద్దులు ఉండవు.. గాలిపటాలు ఎగురవేస్తూ ఆనందంగా గడిపేస్తుంటారు.. పదపదవే గాలిపటామా అంటూ చిన్నారులు వాడవాడలా సందడి చేస్తున్నారు. పాఠశాలలకు సెలవులు ప్రకటించటంతో విద్యార్థులు పతంగుల సంబురాలలో నిమగ్నమయ్యారు.

వివిధ రూపాలలో ఆకర్షిస్తూ..

సంక్రాంతికి పతంగులను ఎగురవేయటం ఆనవాయితీ. కాగితం, ప్లాస్టిక్ పేపర్లతో చతురస్రాకారంగా చేసే పతంగులతో పాటు తుమ్మెద, పులి, సింహం, డోరేమాన్ వంటి వివిధ ఆకారాలలో గాలిపటాలు ఆకర్షిస్తున్నాయి. వివిధ రూపాలలో ఉన్న పతంగులు పిల్లల్లో ఆసక్తిని పెంపొందిస్తున్నాయి. రూ.10 నుంచి రూ.400ల వరకు విలువ చేసే గాలిపటాలను కూడా ఎగురవేస్తున్నారు. అయితే గాలిపటాలు ఎగురవేసేటప్పుడు పిల్లలు జాగ్రత్తగా ఉండాలని పలువురు సూచిస్తున్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

- చెట్లు, విద్యుత్ తీగలపై చిక్కుకున్న గాలిపటాలను తీసే ప్రయత్నం చేయొద్దు.
- రోడ్డు పక్కన గాలిపటాలు ఎగురవేయకుండా ఖాళీ మైదానాలను ఎంచుకోవాలి. డాబాలు, అపార్ట్‌మెంట్లపైన ఎగురవేయటం ప్రమాదకరం.
- రక్షణ గోడలు ఉన్న భవనాలపైనే గాలిపటాలు ఎగురవేయటం మంచిది. ప్రమాదకరమైన చైనా మధ్యతో ఎగురవేయటం వల్ల ఎగురవేసేవారితో పాటు పక్షులకు ప్రమాదమే.
- కాటన్, నైలాన్‌తో దారాలతో మాత్రమే ఎగురవేయటం వల్ల చేతులకు హాని కలగదు.
- తెగిన గాలిపటాలను అందుకునేందుకు రోడ్లపై అడ్డంగా పరిగెత్తకుండా వాహనాలను గమనించాలి.

సంక్రాంతి పండుగ ఆరంభానికి ఒకే రోజు ఉంది. పల్లెల్లో భోగి మంటలు, పిండి వంటలు, గంగిరెద్దుల ఆటలు, పిల్లల గాలిపటాల ఎగరవేతలతో సందడి ఆరంభమైంది దూరప్రాంతాల్లో నివసించేవారు సొంత గూటికి చేరుకుంటున్నారు. పంటల అమ్మకాలతో రైతులు బిజీ అయ్యారు. మహిళలు ఇళ్లల్లో పిండివంటల పనుల్లో నిమగ్నమయ్యారు. 13న భోగి, 14న మకర సంక్రాంతి, 15న కనుమను సంప్రదాయంగా జరుపుకుంటారు. ఉదయాన్నే హరిదాసులు సందడి చేస్తూ.. సంక్రాంతికి స్వాగతం పలకనున్నారు.
– తల్లాడ



సత్తుపల్లిలో గాలిపటాలు ఎగురవేస్తున్న చిన్నారులు



తల్లాడలో అరిసెలు చేస్తున్న మహిళలు

జాగ్రత్తలు తప్పనిసరి..



పతంగులు ఎగురవేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి. తల్లిదండ్రుల పర్యవేక్షణలో పిల్లలు పతంగులు ఎగురవేయటం మంచిది. గాలిపటాలు విద్యుత్ తీగలకు తగిలి ఇరుక్కుపోతే వాటిని తీసేందుకు ప్రయత్నించవద్దు. డాబాలపై ఎగురవేయటం ప్రమాదకరం.
– టి.కిరణ్, సీఐ, సత్తుపల్లి

చాలా ఆనందంగా ఉంది..



సంక్రాంతి పండుగ వచ్చిందంటే గాలిపటాలు ఎగురవేస్తాం. స్నేహితులతో కలిసి పోటీపడుతూ ఎక్కువ ఎత్తుకు గాలిపటం పోతుంటే చాలా ఆనందంగా ఉంటుంది. మార్కెట్లో చాలా రకాల గాలిపటాలు వచ్చాయి. గాలిపటం ఎంత ఎత్తుకు ఎగిరితే అంత సంతోషంగా ఉంటుంది.
– సీహెచ్.మాన్విత, సత్తుపల్లి

సంతోషంగా జరుపుకుంటాం..



ప్రతి ఏటా జనవరిలో వచ్చే సంక్రాంతికి పంటలు ఇంటికి చేరుతాయి. కుటుంబ సభ్యులు, బంధువులతో గ్రామాల్లో పండుగ మూడు రోజులు ఉంటుంది. ముఖ్యంగా పదిమంది మహిళలు కలిసి వంటలు చేసుకుని.. సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకుంటాం.
– సరికొండ లక్ష్మీపద్మావతి, తల్లాడ

వైభవంగా గోదాదేవి కల్యాణం



18 రకాల పుష్పాలతో గ్రామోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

తల్లాడ: తల్లాడలోని హనుమత్ పద్మావతి సమేత వేంకటేశ్వర ఆలయంలో శనివారం కన్నుల పండుగగా పుష్పయాగం, గోదాదేవి కల్యాణం జరిగింది. రెడ్డి సంఘం ఆధ్వర్యంలో 18 రకాల పుష్పాలతో స్వామికి పుష్పయాగం చేశారు. ముందుగా స్వామివారిని గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం కల్యాణ మండపంలో అర్చకులు దివి సీతారామాచార్యులు, బాలక్రిష్ణమాచార్యులు, సీతమ్మల ఆధ్వర్యంలో శ్రీనివాసుడు, పద్మావతి అమ్మవారిని పుష్పాలతో, తులసీ దళాలతో అలంకరించి యాగం చేశారు. ఈ సందర్భంగా కమ్మ సంఘం ఆధ్వర్యంలో గోదాదేవి కల్యాణం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో శేషగిరిరావు, నారాయణరావు, కృష్ణారావు, రాజశేఖర్‌రెడ్డి, నాగిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, భద్రారెడ్డి, జనార్దన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటయ్య, నరసింహారావు, చిన్నస్వామి, శ్రీను, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వేణు గోపాలస్వామివారి దేవాలయంలో..

కల్లూరు: కల్లూరులోని శ్రీ సంతాన వేణు గోపాల స్వామి దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకుడు సౌమిత్రి రామాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి, అమ్మవార్లకు 108 గంగాళాలలో నైవేద్యం సమర్పించారు. అనంతరం గోదాదేవి అమ్మవారిని వీధుల్లో ఊరేగించారు.

శ్రీపార్థసారథిస్వామి ఆలయంలో..



కూడారై ఉత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని గీతాజ్ఞాన మందిరంలో గల శ్రీపార్థసారథిస్వామి ఆలయంలో శనివారం కూడారై ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 108 వెండి పాత్రల్లో స్వామివారికి నైవేద్యాన్ని సమర్పించారు. ముందుగా రోహిణి నక్షత్రం సందర్భంగా స్వామివారికి నవకలశ స్నపన పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు అందించి అన్నప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో వెంకటనర్సయ్య, రాజా, పురుషోత్తం, లీలాకృష్ణ పాల్గొన్నారు.

నాగులవంచ రామాలయంలో..



స్వామికి లక్ష పుష్పార్చన చేస్తున్న అర్చకులు

చింతకాని: మండలంలోని నాగులవంచ శ్రీ కోదండరామస్వామి ఆలయంలో స్వామికి లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించి.. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు శ్రీనివాసరావు, శాంతయ్య, రమేష్, అప్పారావు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

13న నర్సింహస్వామి దేవాలయంలో..

ఏన్కూరు: మండలంలోని గార్లఒడ్డు శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి దేవాలయంలో ఈ నెల 13న గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఈఓ శేషయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటల నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి 11.15 గంటలకు గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్నామని.. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించాలని కోరారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

సత్తుపల్లిరూరల్: పట్టణంలోని కృషి పబ్లిక్‌స్కూల్‌లో 1993–94 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు శనివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఒకరినొకరు పలకరించుకొని ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అప్పటి గురువులు అప్పారావు, రమణ, ప్రభాకర్‌రెడ్డి, ప్రసాద్, సమ్మద్, సలీం, నాగేశ్వరరావులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రవీణ్‌రెడ్డి, కిషోర్, అశోక్, రాజా, పూర్ణ, రాధారుక్మిణి, షాజిద, అనిత, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



అలనాటి గురువులతో పూర్వ విద్యార్థులు

దశరథ్‌నాయక్‌కు అవార్డు



అవార్డు అందుకుంటున్న దశరథ్‌నాయక్

తల్లాడ: ధార్మిక గురువు డాక్టర్ రామ్‌రావు పేరిట ఇస్తున్న గోర్ బంజరారత్న అవార్డుకు తల్లాడ మండలం మల్సూర్‌తండాకు చెందిన ధరంసోత్ దశరథ్‌నాయక్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మహారాష్ట్రలోని పొరాదేవి సంత్ సేవాలాల్ మందిర ప్రాంగణంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన అవార్డు అందుకున్నారు. ఈమేరకు మండల వాసులు పలువురు దశరథ్‌ను అభినందించారు.

అనారోగ్యంతో ఉపాధ్యాయుడి మృతి



మర్రి భూమయ్య

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు మర్రి భూమయ్య(58) శనివారం మృతి చెందాడు. ఈయన గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దశాబ్దాలు పాటు భూమయ్య పలు పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ విద్యాభివృద్ధికి కృషి చేశారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. మృతదేహానికి కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి నివాళి అర్పించారు. సంతాపం తెలిపిన వారిలో నాయకులు నర్సింహారావు, పిచ్చిరెడ్డి, అక్కిరెడ్డి, పుల్లారెడ్డి, పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ధర్నా నిర్వహిస్తున్న ఏఐటీయూసీ నాయకులు, కాంట్రాక్ట్ కార్మికులు

సత్తుపల్లిరూరల్: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీఓ నంబర్ 22 ప్రకారం వేతనాలను పెంచాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం జేవీఆర్ ఓసీ పీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ రాజేశ్వరరావుకు వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు. సత్తుపల్లి ఏరియా కార్యదర్శి ఎస్.సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య మాట్లాడారు. భవిష్యత్‌లో ఏఐటీయూసీ అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేపడుతుందన్నారు. కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కామ్రేడ్ జి.వీరస్వామి, కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రాములు, సత్తుపల్లి ఏరియా నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

మేరీ ఇమ్మాక్యులేట్ పాఠశాలలో..



పాఠశాలలో ముగ్గులు వేస్తున్న చిన్నారులు

వైరా: వైరా శాంతినగర్ మేరీ ఇమ్మాక్యులేట్ పాఠశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలు అందమైన రంగవల్లులు వేసి తీర్చి దిద్దారు. పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ మీనా, హెచ్ఎం సిస్టర్ యమున, సిస్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పల్లిపాడు కార్తీక్ విద్యాలయంలో..



పల్లిపాడులో భోగిమంటలు వేస్తున్న ఉపాధ్యాయులు

కొణిజర్ల: మండలంలోని పల్లిపాడులోని కార్తీక్ విద్యాలయంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నల్లబోలు మాధవరెడ్డి భోగి మంటలు వేసి సంక్రాంతి వేడుకలను ప్రారంభించారు. బాలికలు ముగ్గులు వేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేపీఆర్ గౌతమ్, చైతన్య టెక్నో పాఠశాలల్లో..



చిన్నారులకు భోగిపండ్లు పోస్తున్న ఎంఈఓ రాజేశ్వరరావు, కేపీఆర్ పాఠశాల యాజమాన్యం

సత్తుపల్లిరూరల్: పట్టణంలోని కేపీఆర్ గౌతమ్ స్కూల్, గుడిపాడురోడ్డులోని చైతన్య టెక్నో స్కూల్‌లో ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు చిన్నారులకు భోగిపండ్లు పోసి ఆశీర్వదించారు. బాలికలకు రంగవల్లుల పోటీలు, బాలురకు రంగురంగుల గాలిపటాలను ఎగురవేశారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమాలలో పాఠశాలల యాజమాన్యాలు మందపాటి ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, మురళీకృష్ణ, సుజాత, రాకేష్, రవికుమార్, ఏసుబాబు, వెంకటప్పారెడ్డి, నర్సింహారావు పాల్గొన్నారు.

బాలాజీ మోడల్ స్కూల్‌లో..

కల్లూరు: కల్లూరు బాలాజీ మోడల్ స్కూల్‌లో ముగ్గుల పోటీలతో పాటు, బొమ్మల కొలువు, హరిదాసు వేషధారణ అలరించాయి. అనంతరం చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల కరస్పాండెంట్ వలసాల బాలాజీ, స్వాతి, హెచ్ఎంలు కొదమసింహం నరేంద్ర, శ్రీను, కిరణ్‌కుమార్, రజని, కల్యాణి పాల్గొన్నారు.

తెలంగాణ గ్రామర్ స్కూల్‌లో..

కల్లూరులోని తెలంగాణ గ్రామర్ స్కూల్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎస్ఐ డి.హరిత, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు, టీజీఎస్ వైస్ చైర్మన్ పసుమర్తి చందర్‌రావు, కాటేపల్లి రజనీకాంత్‌లు బహుమతులు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఇందిర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనంతసాగర్‌లో ముగ్గుల పోటీలు..

చింతకాని: మండలంలోని అనంతసాగర్ గ్రామంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో మహిళలకు శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి ముగ్గురి విజేతలకు నూతలపాటి రమ్య దంపతులు వరుసగా రూ.5,016, 3,016, 1,016 నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ మాజీసర్పంచ్ మంగతాయమ్మ, మాజీ వైస్ సర్పంచ్ వెంకటేశ్వర్లు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మండలస్థాయి క్రీడా పోటీలు

ఆళ్లపాడులో పది మండలాల స్థాయి క్రికెట్, కబడ్డీ పోటీలు..



పోటీలను ప్రారంభిస్తున్న మల్లు నందిని

బోనకల్: మండలంలోని ఆళ్లపాడులో అమ్మఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పది మండలాల స్థాయి క్రికెట్, కబడ్డీ పోటీలను శనివారం మల్లు నందిని ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు పైడిపల్లి కిశోర్, గాలి దుర్గారావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, కందుల పాపారావు, బుంగా రాములు, మరీదు బరకయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు మూడు మండలాల స్థాయి షటిల్ టోర్నమెంట్

కారేపల్లి: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని.. కారేపల్లి, కామేపల్లి, ఇల్లందు మండలాల స్థాయి షటిల్ టోర్నమెంట్‌ను జీవన్ అన్న యువసేన ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు జూపల్లి రాము, అశోక్, దామెర్ల నాగరాజు, అమీర్, మురళీ సిద్దు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కారేపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని పాతపోలీసు స్టేషన్ ఆవరణలో.. జరిగే షటిల్ టోర్నమెంట్‌లో విజేతలకు మొదటి బహుమతిగా రూ.5వేలు, షీల్డు, రెండో బహుమతిగా రూ.3వేలు, షీల్డు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్‌నంబర్ 95053 83935ను సంప్రదించాలని కోరారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు

వైరా: వైరా మున్సిపాలిటీ శాంతినగర్ సమీపంలోని న్యూలిటిల్ ఫ్లవర్స్ పాఠశాల 9వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను కాళోజీ అవార్డు గ్రహీత కవి, రచయిత, విమర్శకుడు డాక్టర్ రావులపాటి సీతారామ్, వైరా ఏసీపీ రహమాన్ ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి మంచి విజయాలు సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పోతినేని భూమేష్, డైరెక్టర్లు డాక్టర్ కాపా మురళీ కృష్ణ, కుర్రా సుమన్, లగడపాటి ప్రభాకర్, ప్రిన్సిపాల్ షాజీ మాధ్యు, ఏఓ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఓబన్న పోరాటం స్ఫూర్తిదాయకం



సత్తుపల్లిలో వడ్డెర ఓబన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాగమయి, నాయకులు

వైరా/సత్తుపల్లిటౌన్: ఆనాటి స్వాతంత్ర యోధుడు ఒడ్డెర ఓబన్న పోరాటం స్ఫూర్తి దాయకమని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, మున్సిపల్ చైర్మన్ జైపాల్ తెలిపారు. ఈ సందర్భంగా వైరాలో ఓబన్న చిత్రపటానికి, సత్తుపల్లి పట్టణంలోని స్టాట్యూ సెంటర్‌లో ఆయన విగ్రహానికి, కాకర్లపల్లిలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా సత్తుపల్లి వడ్డెర సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాలల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్, నర్సింహారావు, చెన్నారావు, వడ్డెర సంఘం బాధ్యులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల ఐక్యవేదిక నాయకులు శ్రీనివాసరావు, చిన్నరాములు, కోటదాసు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.